TIMES OF VARTHA (28-06-2025)1_times of varha main (13-2).qxd 6/28/2025 5:21 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ శనివారం, 28 - జూన్ - 2025 సంపుటి : 16 సంచిక : 337 పేజీలు 08 వెల : 6/-


## ప్రపంచ పోలీసు క్రీడా పోటీలకు భారత్ ఆతిథ్యం

### కేంద్ర హెూం మంత్రి అమిత్ షా



ఢిల్లీ: ప్రపంచ పోలీసు క్రీడల ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికైంది. ప్రతిష్టాత్మకమైన 2029 ప్రపంచ పోలీస్, అగ్నిమాపక క్రీడలకు అహ్మదాబాద్ వేదిక అయింది. ఆతిథ్య దేశంగా భారత్ ఎంపికవడంతో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు అమిత్ షా ఇవాళ(శుక్రవారం) ప్రకటన విడుదల చేశారు. ప్రతి భారత పౌరుడికి ఇది గొప్ప గర్వకారణమని అమిత్ షా పేర్కొన్నారు. పోలీసు క్రీడల నిర్వహణకు భారత్ ప్రతిష్టాత్మక బిడ్‌ను గెలుచుకుందని అమిత్ షా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్మించిన విస్తారమైన క్రీడా మౌలిక సదుపాయాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అన్నారు. 1985 నుంచి ప్రతి రెండేళ్లకు ఒకసారి ప్రపంచ పోలీసు, అగ్నిమాపక క్రీడలు జరుగుతున్నాయి. ఇప్పటివరకు 20 సార్లు ప్రపంచ క్రీడలు జరిగాయి. ఎనిమిదిసార్లు అమెరికా, ఐదుసార్లు కెనడా, నాలుగుసార్లు యూరప్, రెండుసార్లు బ్రిటన్, ఒకసారి చైనా నిర్వహించింది. 2007లో అడిలైట్‌లో జరిగిన క్రీడల్లో తొలిసారి ఇండియన్ పోలీస్ కంటింజెంట్ పాల్గొంది. 2023 కెనడాలో జరిగిన 20 పోలీసు క్రీడల్లో 343 పథకాలను 133 మంది పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు. వీటిలో 224 బంగారు, 82 వెండి, 37 కాంస్య పథకాలు ఉన్నాయి. 2007 నుంచి 2023 వరకు 1400 పథకాలను భారత పోలీసు సిబ్బంది గెలుచుకున్నారు.
జాతీయ స్థాయిలో అన్నమలైకి బాధ్యతలు అప్పగిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా అన్నారు. తమిళనాడు బిజెపి నాయకుడు కె. అన్నామలై రాష్ట్ర రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తారని, అదే సమయంలో ఆయనకు జాతీయ స్థాయిలో బాధ్యతలు అప్పగిస్తామని అన్నారు.



## తెలంగాణకు ఎందుకు నిధులు ఇవ్వరు?

### ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కేంద్ర ప్రభుత్వం దేశంలో బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌కు నిధులు కేటాయించినట్లు తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదని ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రశ్నించారు. ఇక్కడ ఆ పార్టీకి ఉన్న ఎనిమిది మంది ఎంపీ లు, మరో ఎనిమిది మంది ఎమ్మెల్యే లు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌ఛార్జి కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం ప్రజాసేవ భవన్‌లో శుక్రవారం విలేకరులతో ఆయన మాట్లాడారు. గతంలో 22 మంది సిఎంలు పాలించిన సమయంలో ఉమ్మడి రాష్ట్ర అప్పు రూ.75 వేల కోట్లు ఉంటే.. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో అప్పు ఏకంగా రూ.8ల క్షల కోట్లకు చేరిందని మండిపడ్డారు.గత పార్టీ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నష్టపోయిందని, ఈభివృద్ధి కంటే అధికంగా విధ్వంసం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వానిది కేవలం గోబెల్ ప్రచారం మాత్రమేనని వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి నిధులు తీసుకురావడంతో బిజెపి ఉన్న ఎనిమిది మంది ఎంపిలు, మరో ఎనిమిది మంది ఎంఎల్‌ఎలు ఏంచేస్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై మాట్లాడే నైతిక హక్కు ఆ పార్టీ నాయకులకు లేదని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఇబ్బందులకు గురిచేస్తున్నా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని, అవినీతికి ఆస్కారం లేకుండా పాలన సాగిస్తున్నామని చెప్పారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదు లను వెనువెంటనే పరిష్కరించాలని.. ఆ దిశగా అధికారులకు ఆదేశాలు జారీ చేశామని గుర్తు చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయని, ఇక్కడ పర్యాటకంగానూ అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. ఫోన్ ట్యాపింగ్‌కు గురైన వారిలో తన పేరు కూడా ఉండొచ్చని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ సమావేశంలో ఎంఎల్‌ఎసి దండే విఠల్, కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి, నాయకులు శ్యామ్ నాయక్, దిగంబర్ రావు పాటిల్, గోక గణేష్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, గిమ్మ సంతోష్ రావు, కొండ గంగాధర్, మునిగెల నర్సింగ్, కలాల శ్రీనివాస్, రామ్ కుమార్, బొల్లారపు బాబన్న, రఫీక్, శ్రవణ్ నాయక్ , రవి తదితరులు పాల్గొన్నారు.

## ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు

### ఎన్నికలు సకాలంలో ఎందుకు నిర్వహించలేదు? : ఆరా తీసిన హైకోర్టు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :




హైదరాబాద్‌లోని అంతర్జాతీయ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కి గతంలో 3.7 ఎకరాలను రాష్ట్ర ప్రభు త్వం కేటాయించడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. భూమిని కేటాయిస్తూ 2021లో వెలువడిన జీవోను రద్దు చేసింది. ఐఏఎంసీ నిర్వహణకు రూ.3 కోట్ల నిధులను కేటాయింపునకు వెలువడిన మూడు జీవోలను ఆమోదించి ంది ఐఏఎంసీకి 3.70 ఎకరాల భూమి, నిర్వహణ నిమిత్తం ఆర్థిక సాయంగా రూ. మూడు కోట్ల చెల్లింపులకు విడుదల చేసిన మూడు జీవోలను సవాల్ చేస్తూ దాఖలైన రెండు వేర్వేరు ప్రజాప్రయోజన వ్యాజ్యంకైట శుక్రవారం హైకోర్టు న్యాయ మూర్తులు జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ కె.సుజనలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరి ంచింది. శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని సర్వే 83/1లో 3.70 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం జీవో 126ను జారీ చేసింది. ఐఏఎంసీ నిర్వహణ ఖర్చుల నిమిత్తం ఏటా రూ.3 కోట్ల నిధుల విడుదలకు సంబంధించిన జీవోలు 76, 6, 365ను కూడా జారీ చేసింది. వీటిని కొట్టేయాలంటూ అడ్వొకేట్లు వెంకట్రామిరెడ్డి, కోటి రఘునాథరావు వ్యక్తిగత హోదాలో పిల్స్ వేశారు. దీనిపై హైకోర్టు ఇచ్చిన తీర్పులో.. ల్యాండ్ రెవెన్యూ రూల్స్ 1975 నిబంధనను ప్రభుత్వం ఉల్లంఘించి భూకేటాయింపు చేసింది, ఐఏఎంసీ కంపెనీల చట్టం కింద నమోదు కాలేదు. దీని ప్రకారం కూడా భూకేటాయింపు చెల్లదు. ప్రభుత్వ భూమిని ప్రయివేట్ సంస్థకు ఉచితంగా బదిలీ చేయడానికి వీల్లేదు. నిధుల కేటాయింపు సబబే. అయితే, ఆ నిధుల కేటాయింపులను ఐదేండ్ల తర్వాత కూడా కొనసాగించే అంశంపై ప్రభుత్వం ఆలోచన చేయాలి. నిధుల కేటాయింపు చేస్తున్నప్పటికీ ఐఏఎంసీ పనితీరు సంతృప్తికరంగా లేదు. గత 4 సంవత్సరాలు ఐఏఎంసీ పని తీరు ఆశాజనకంగా లేదు. ఇందుకు కేసుల పరిష్కార లెక్కలే నిదర్శనం. గత జనవరి నాటికి 15 ఆర్బిట్రేషన్ కేసులను నిర్వహిస్తే అందులో 11, మీడియేషన్ కేసులు 57కిగాను 17 చొప్పున కొలిక్కి వచ్చాయి. దీనికి తోడు ఐఏఎంసీ ట్రస్ట్ బోర్డు తమ ఆస్తులను విక్రయించేందుకు వీలుగా నిబంధన 6(డి) చేర్చడం తీవ్రమైన విషయం. ఇలాంటి నిబంధన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఖరీదైన ప్రాంతంలో 3.7 ఎకరాలను ఉచితంగా ఇవ్వడం చెల్లదు. ప్రభుత్వం నుంచి ప్రయివేటు సంస్థ అయిన ఐఏఎంసీ శాశ్వత ప్రాతిపదికపై ఆర్థిక సాయం పొందకూడదు. ఐదేండ్ల తర్వాత ఆర్థిక సాయం కొనసాగించాలో లేదో రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఆలోచన చేయాలి.. అని కోర్టు చెప్పింది. పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది ఎస్.సత్యం రెడ్డి వాదిస్తూ, కోట్ల రూపాయల విలువైన 3.70 ఎకరాల ప్రభుత్వ భూమిని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఐఏఎంసీకి కేటాయించడం దారుణం. దీనివల్ల రాష్ట్రానికి తీరని నష్టం. ప్రయివేటు ట్రస్ట్‌కు నిబంధనలకు విరుద్ధంగా నిధులను కేటాయించడమేగాకుండా నిర్వహణకు నిధులు కేటాయించడం ప్రజాధనం దుర్వినియోగం చేయడమేనని న్యాయవాదులు వాదించారు. ఐఏఎంసీ తరపున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదిస్తూ, ప్రజాప్రయోజనాల కోసమే ప్రభుత్వం భూమి/నిధులు ఇచ్చిందన్నారు. రాష్ట్రం ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ, కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకుంటే..

మిగతా 6లో..

## స్థానిక ఎన్నికల సమరంలో ముదిరాజులు సత్తా చాటాలి

- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి ఉప సభాపతి డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్

6లో..

## బెదిరించి బాండ్లు కొనిపించారు



- నా భూమిని కొన్న వ్యక్తికి బెదిరింపు
- ఫోన్‌ట్యాపింగ్ కేసులో బిఆర్ఎస్‌పై ఎంపి కొండా సంచలన ఆరోపణ
- వారెంట్ లేకుండా తన కార్యాలయాన్ని తనిఖీ చేశారని ఫిర్యాదు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నా నుంచి భూమి కొనుగోలు చేసిన వ్యక్తి ఫోన్ ట్యాప్ చేసి అతన్ని బెదిరించి రూ. 13 కోట్ల విలువ చేసే తమ పార్టీ ఎలక్టోరల్ బాండ్లను గత ప్రభుత్వం కొనిపించిందని చె వెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర రెడ్డి ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ కే సులో సిట్ ముందు విశ్వేశ్వర్‌రెడ్డి శుక్రవారం హాజరై తన వాంగ్మూ లం వినిపించారు. ఆ తర్వాత ఆయన మీడియాతో మాట్లాడుతూ గ త బిఆర్ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తన కు టుంబ సభ్యులు, సన్నిహితులుల ఫోన్లు ట్యాప్ అయినట్లు సిట్ అధికారులు చెప్పినట్టు తెలిపారు. తాను బిఆర్ఎస్ పార్టీ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్ ట్యాపింగ్ చేశారని విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. రాజకీయ ప్రత్యర్థులు లేకుండా తన పాలనను కొనసాగాలని కెసిఆర్ భావించి ఫోన్ ట్యాపింగ్‌లకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మునుగోడు, హుజురాబాద్, దుబ్బాక ఎన్నికలలో తన ఫోన్ ట్యాప్ చేసి ఆ సమాచారంతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తన స్నేహితుడు రూ. 72 కోట్లతో బంగారం కొనుగోలు చేస్తే అవి తన డబ్బులు అంటూ పోలీసులు ఇబ్బంది పెట్టారన్నారు.

మిగతా 4లో..

## గిగ్ కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

- వారి కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు
- త్వరలోనే చట్టం తేబోతున్నాం : వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీ మేరకు గిగ్ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందనీ, వారి కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయడంపై ఆలోచిస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. త్వరలోనే రాష్ట్రంలోని నాలుగున్నర లక్షల గిగ్ కార్మికుల కోసం ఒక చట్టం కూడా చేయబోతున్నామని తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గిగ్ వర్కర్ల కోసం ఇప్పటికే రాజస్తాన్, కర్నాటక రాష్ట్రాల్లో చట్టాలున్నాయని గుర్తుచేశారు. గిగ్ వర్కర్ల హక్కుల అమలు చట్టం రూపకల్పన కోసం పబ్లిక్ డొమైన్‌లో చర్చ పెట్టగా 66 సలహాలొచ్చాయన్నారు. ఇటు గిగ్ వర్కర్లతోనూ, అటు యాజమాన్యాలతోనూ చర్చించి మెరుగైన చట్టాన్ని రూపొందిస్తామని హామీనిచ్చారు. గిగ్ వర్కర్లు సరఫరా చేసే ఉత్పత్తులపై ఒకటెండ్రు శాతం సెస్ వసూలు చేసి బోర్డు ద్వారా వారి సంక్షేమం కోసం ఖర్చుచేయడంపై కసరత్తు చేస్తున్నామని తెలిపారు. వారికి కనీస వేతనం దక్కేలా, సమాజంలో గుర్తింపు దక్కేలా చట్టంలో రూపొందిస్తామని హామీనిచ్చారు.



టైమ్స్ ఆఫ్ వార్త
since: 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## మట్టి కుప్పలని ఎత్తివేయాలని వినతి..

### ఓబీసీ చైర్మన్ తూము సంతోష్ కుమార్..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి





కూకట్ పల్లి నియోజక వర్గం మూసాపేట్ గ్రామంలోని ఇందిరా గాంధీ బొమ్మ దగ్గర మజీద్ ఎదురుగా మట్టి కుప్పలని ఎత్తి వేయాలని ఓబీసీ చైర్మన్ తూము సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో మూసాపేట్ జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కొన్ని సంవత్సరాల క్రితం ఉండే పాత వాటర్ ట్యాంకు సంపు ఉండేది దాన్ని రోడ్డు వైడింగ్ లో భాగంగా కూల్చివేయడం జరిగింది కూల్చిన మట్టి కుప్పలు అలాగే వదిలి వేయడం వలన ఆ మట్టి కుప్పలపై ఎక్కడో ఇల్లులు కూల్చివేసిన వ్యర్థాలను తీసుకువచ్చి రాత్రి వేళలలో ఈ మట్టి కుప్పలపై పోసి వెళ్తున్నారు. దీనివలన మెయిన్ రోడ్డులో మట్టి కుప్పలు దర్శన మిస్తున్నాయి. చుట్టుపక్కల వారికి వాటి వలన ఉందని డిప్యూటీ కమీషనర్ ఈ విషయంపై తగు చర్యలు తీసుకొని మట్టి కుప్పలని ఎత్తివేయాలని త్వరలో పీర్ల పండుగ ఉంది. కనుక పీర్ల ను ఏర్పాటు చేయడం జరుగుతుందని కోరడం జరిగింది. ఈ విషయం పై స్పందించి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తోట రాజు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యా ప్రమాణాలకు అనుగుణంగా విద్యా బోధన చేయాలి

- రికార్డు స్థాయిలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో అడ్మిషన్లకు కృషి చేయాలి
- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు








టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

2025 – 2026 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలలో అత్యధిక స్థాయిలో అడ్మిషన్లు అయ్యేలా ప్రతి జూనియర్ కళాశాల అధ్యాపక బృందం కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు జారీ చేశారు. అంతేగాక విద్యార్థిని, విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగు పరుచుటకై, జూనియర్ కాలేజీల ప్రిన్సిపల్స్, ఆయా ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషన్ అధికారులు సమిష్టిగా, నిబద్ధతతో కృషి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ఇంటర్మీడియట్, జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ పాల్గొని మాట్లడుతూ ప్రభుత్వము విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తునందున అదే దిశగా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యా బోధన చేయాలన్నారు. పిల్లలకు అర్థమయ్యేలా విద్యా బోధన చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో మన విద్యా వ్యవస్థల్లో ఎలాంటి మార్పులు రావాలి, ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలి అనే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గత సంవత్సరం కంటే ఈసారి ఎక్కువ మంది విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్ర స్థాయి లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఇప్పటి నుండే వార్షిక పరీక్షలకు సన్నద్ధం అయ్యేలా ప్లాన్ చేసుకోవాలని దానికనుగుంగా బోధన చేయాలన్నారు. వారానికి ఒక్కసారి స్లిప్ టెస్ట్ లు పెట్టాలన్నారు. పరీక్షల సమయానికి పిల్లలపై ఒత్తిడి పెట్టకుండా ఇప్పటి నుండే స్లిప్ టెస్ట్ లు పెడుతూ వారు చదివే విధానాన్ని గమనిస్తూ ఉండాలిన్నారు. విద్యార్థులకు స్పెషల్ క్లాసులు తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ప్రధానోపాధ్యాయులు, కమిటీ సభ్యులు నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి విద్యార్థికి ఇప్పటి నుండే అభ్యాస దీపిక ఇవ్వాలని కోరారు. ప్రతి రోజు ప్రేయర్ లో వ్యక్తిగత శుభ్రత, డ్రగ్స్ పై విద్యార్థినీ విద్యార్థు లకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థుల విషయంలో వీక్ గా ఉన్న పిల్లలకు హెల్త్ చెకప్ లు చేయించాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులతో మొక్కలు నాటించా లన్నారు. ఈ విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు 200 సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు, మండల ఎడ్యుకేషన్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గాంధారి మండలంలో ఎలుగుబంటి సంచారం.. ప్రజలు అప్రమత్తం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలంలోని చేద్మల్ తాండ నుండి మంచిప్ప గ్రామానికి వెళ్లే రహదారిలో ఎలుగు బంటి సంచరిస్తున్నట్లు స్థానిక ప్రజలు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎలుగుబంటి తిరుగుతున్నట్లు పలువురు చూసినట్లు చెప్పడంతో, ఆ మార్గంలో ప్రయాణించే వారు భయాందో ళనలకు గురవుతున్నారని స్థానికులు అన్నారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ఇతర వాహనాల్లో ఈ రహదారి గుండా వెళ్లే ప్రయాణికులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒంటరిగా ప్రయాణించడం మానుకోవాలని, ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో మరింత అప్రమత్తత అవసరమని హెచ్చరించారు. అటవీ శాఖ అధికారులు వెంటనే స్పందించి, ఎలుగుబంటిని పట్టుకుని సుర క్షిత ప్రాంతానికి తరలించాలని, ప్రజల భద్రతకు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## నేడు నాగ్లూర్, ముధోలి రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల మొఖా పరిశీలన

### తహసీల్దార్ రేణుక చౌహాన్



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

భూ సమస్యల పరిష్కారం కొరకు గాంధారి మండలంలోని నాగ్లూర్, ముధోలి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సుల మొఖా పరిశీలన నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న రైతులు గ్రామ ంచాయతీ కార్యాలయం నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు ఉంటుందని ఆమె తెలిపారు. భూ సమస్యలు ఉన్న ఫీల్డ్ లో వెళ్లి పరిష్కారం చేస్తామని ఆమె తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## సీఎం, మంత్రి, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం రోజున సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతు భరోసా ఇవ్వడంపై రైతులు సంతోషం వ్యక్తం చేశారు. పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ, 6 వేలు ఖాతాల్లో జమ చేసినందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఏం సి చైర్మన్ పరమేష్, వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## సెక్యూరిటీ కార్మికుడు నాదిష్ కి రావలసిన వేతనం ఇప్పించిన..

### -బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం "కిడ్జ్ ఫెసిలియస్ మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ" గాజులరామారం పరిధిలోని లో నాదిష్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి సెక్యూరిటీ సూపర్వైజర్ గా పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ లో సెక్యూరిటీ సూపర్వైజర్ గా మానేయడం జరిగింది... నాదిష్ అనే కార్మికుడికి ఈ ఈ సంవత్సరం మార్చ్ నెల వేతనం 24,000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని ఎన్నిసార్లు అడిగినా నాదిష్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు అని తెలుసుకొని అడిగి విసుగు చెందిన సెక్యూరిటీ కార్మికుడు నాదిష్ తనకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి సెక్యూరిటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన మేనేజ్ మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ ఏజెన్సీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి నాదిష్ కి రావలసిన వేత్తనం 24,000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది. కార్మికుడు నాదిష్, మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు...

## ఎస్‌వి విద్యాలయం పేరుతో శ్రీ చైతన్య స్కూల్ యజమాన్యం దగా

- శ్రీ చైతన్య స్కూల్ పేరుమీద రిజిస్ట్రేషన్ లేకున్నా, శ్రీ చైతన్య స్కూల్ పేరుమీద, కొనసాగుతున్న విద్యాసంస్థ
- ఎస్వీ విద్యాలయంలో శ్రీ చైతన్య స్కూల్ పేరుమీద పుస్తకాలు, నోట్ బుక్స్, టై, బెల్టులు, స్కూల్ యూనిఫామ్, టీ షర్ట్స్ అమ్మకాలు
- ఎస్వీ విద్యాలయాన్ని మూసివేయాలని, ఎల్ హెచ్ పి ఎస్, ఎల్ ఎస్ ఓ సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు నిరసన



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్వీ విద్యాలయంలో, శ్రీ చైతన్య పేరుమీద అక్రమ దందా నడుస్తుందని, అలాంటి స్కూల్ నీ క్షణమే మూసివేయాలని ఎల్ హెచ్ పి ఎస్, ఎల్ ఎస్ ఓ సంఘాల ఆధ్వర్యంలో స్కూల్ ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందులాల్, ఎల్ ఎస్ ఓ జిల్లా కన్వీనర్ బోడ చందులాల్ మాట్లాడుతూ. విద్యను వ్యాపారం చేస్తూ, సామాన్య ప్రజల నుండి అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్వీ పాఠశాల పేరు మీద నడుస్తున్న శ్రీ చైతన్య స్కూల్, రిజిస్ట్రేషన్ లేకుండా స్కూల్ నిర్వహణ జరుగుతుందని, అలాంటి స్కూల్ ని తక్షణమే మూసివేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ అధికారులకు తెలిసిన, తెలియనట్టు వ్యవహరిస్తుండటం సిగ్గుచేటని అన్నారు. ఎస్వీ స్కూల్ పేరుతో, శ్రీ చైతన్య స్కూల్ నడుస్తుందని, స్కూల్లో పాఠ్యపుస్తకాలు అమ్మొద్దని ఆదేశాలు ఉన్న, ఆ యొక్క ఆదేశాలను తుంగలో తొక్కి ఇష్టం వచ్చినట్టుగా, పుస్తకాలు, నోట్ బుక్స్, స్కూల్ యూనిఫాం, డైరీ, టై, బెల్ట్ ఇంకా విద్యార్థులకు స్కూల్లోనే అమ్ముతూ, విద్యాశాఖ ఆదేశాలను పాఠశాల యజమాన్యం పట్టించుకోవడం లేదని అన్నారు. తక్షణమే ఆ యొక్క స్కూల్ ని మూసి వేయకపోతే ఎల్ హెచ్ పి ఎస్, ఎల్ ఎస్ ఓ, ఇంకా మిగతా ప్రజా విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు భూక్య రమేష్ నాయక్, పవన్ నాయక్, అజ్మీరా వెంకన్న నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల అవగాహన డ్రైడే - ఫ్రైడే కార్యక్రమం

### జిల్లా పంచాయతీ అధికారి మురళి

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండల కేంద్రంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులకు అవగాహన మరియు 'డ్రైడే – ఫ్రైడే' కార్యక్రమంలో భాగంగా జిల్లా పంచాయితీ అధికారి మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. త్వరగా నిర్మించి లబ్ధి పొందాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఆయన అన్నారు. ఇళ్లలో నీరు నిల్వ ఉండే ప్రదేశాలను ఎప్పటకప్పుడు శుభ్రపరచాలని, తద్వారా దోమల లార్వాలు వృద్ధి చెందకుండా నివారించవచ్చని తెలిపారు. నీటి ట్యాంకులు, కూలర్లు, పూలకుండీలు, పాత టైర్ల వంటి వాటిలో నీరు నిలిచి పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, ప్రతి శుక్రవారం ప్రతి ఒక్కరూ తమ గృహాలలో పరిసర ప్రాంతాలలో 'డ్రైడే' పాటించి, గ్రామాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి సరస్వతి, లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# వంద పడకల ఆసుపత్రికి స్థలం అప్పగింత

**ఎమ్మెల్యే కృష్ణారావు వినతికి స్పందించిన నూతన కలెక్టర్ ఇ౯ా.కలెక్టర్ మను చౌదరి కి కృతజ్ఞతలు తెలిపిన కృష్ణా రావు...**

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కేపీహెచ్ బి కాలనీలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని ఎట్టకేలకు ఆరోగ్య శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గత రెండు సంవత్సరాల క్రితం నుంచి హౌసింగ్ బోర్డు పరిధిలోని ఆసుపత్రి స్థలాల్ని స్వాధీనం చేసుకోవాలని, ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక కూకట్ పల్లి ఎం ఎల్ ఏ మాధవరం కృష్ణారావు పలుమార్లు ఆరోగ్య శాఖ అధికారులను, జిల్లా కలెక్టర్ ను కలిసి విన్నవించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన మను చౌదరిని గత గురువారం కూకట్ పల్లి నియోజక వర్గం కార్పొరేటర్లతో కలిసి మాధవరం కృష్ణారావు కలిశారు. నియోజకవర్గంలో పెండింగ్ సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. హౌసింగ్ బోర్డుకు చెందిన ఒక ఎకరం 17 గుంటల విలువైన స్థలాన్ని వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి కేటాయించినప్పటికీ ఆరోగ్య శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని, కనీసం స్థలాన్ని స్వాధీనం కూడా చేసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం మల్కాజ్ గిరి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ తో పాటు పలువురు అధికారులు వచ్చి ఆసుపత్రికి కేటాయించిన స్థలాల్ని స్వాధీనం చేసుకున్నట్లు హౌసింగ్ బోర్డు వెస్టర్న్ డివిజన్ ఈఈ కిరణ్ బాబు తెలిపారు. వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కృషి చేయడమే కాకుండా స్థలాన్ని స్వాధీనం చేసే విషయంలో చొరవ తీసుకున్న ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు ను హౌసింగ్ బోర్డు వాసులు అభినందించారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని కూడా స్వాధీనం చేసుకొనున్నారు.కలెక్టర్ కి ధన్యవాదాలు.ఆసుపత్రి స్థలం స్వాధీనం విషయంలో అడిగిన వెంటనే స్పందించి వారం రోజుల్లోనే స్థలాల్ని స్వాధీనం చేసుకునేలా చర్యలు తీసుకున్న నూతన కలెక్టర్ మను చౌదరికీ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు...

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**కాంగ్రెస్ నాయకులు...**



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని గుర్జాల్ తాండలో శుక్రవారం రోజు స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుర్జల్ తాండాలోని లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ పరమేష్, మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూర్పు రాజులు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఉదల్ సింగ్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్, మాజీ ఏఎంసీ చైర్మన్ తాన్ సింగ్ నాయక్, గ్రామ అధ్యక్షుడు జగదీష్, నరేందర్, విజయ్, గజరాజ్,నర్సింగ్, గ్రామస్తులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన మండల కాంగ్రెస్ నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని గుర్జాల్ తాండలో శుక్రవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన చేసినట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్లానింగ్ ప్రకారమే కట్టుకోవాలని వారు తెలిపారు. లబ్ధిదారులు త్వర త్వరగా నిర్మించి లబ్ధి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర లాభానా ప్రెసిడెంట్ మాజీ ఏఎంసి చైర్మన్ తాన్ సింగ్ నాయక్, మాజీ మండల కాంగ్రెస్ ప్రెసిడెంట్ తూర్పు రాజులు, ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హైమద్, గడ శంకర్, టౌన్ ప్రెసిడెంట్ సాయిబాబా, కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్తులు లబ్ధిదారులు సాయిమాల్, తదితరులు పాల్గొన్నారు

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**తహసీల్దార్ రేణుక చౌహాన్**



టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి మండలంలోని జువ్వాడి, బ్రాహ్మణపల్లి, రామ్ లక్ష్మణ్ పల్లి, గుర్జల్ తాండ గ్రామలలో శుక్రవారం రోజు లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసినట్లు తహసీల్దార్ రేణుక చౌహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని లబ్ధిదారులకు ఇంటికి వెళ్లి అందజేసినట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ పరమేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహన్ నాయక్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి తూర్పు రాజులు, మాజీ సర్పంచ్ సంజీవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లైని రమేష్, టౌన్ ప్రెసిడెంట్ సంఘని బాబా, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్దార్ నాయక్, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు బిస గణేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘని బాలయ్య,సయ్యద్ హైమద్ మదర్ బాయ్,సతీష్, కయతి సాయిలు గడ శంకర్,సంతోష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సీతారాముల వారి కళ్యాణంలో పాల్గొన్న టిపిసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

శ్రీరాములోరి జన్మ నక్షత్రం పునర్వసు సందర్భంగా కూకట్ పల్లి వివేకానంద నగర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం సీతారాముల వారి కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కుటుంబంతో సహా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్రాహ్మణుల సూచనలతో రాముల వారి కల్యాణంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు...

## జగన్నాథ్ ఆలయ నిర్మాణానికి స్థలం, ఆలయ నిర్మాణనికి సహకరిస్తా





**ఇందూర్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం హిందూ ఆలయాల పునః నిర్మాణానికి పునుకుంది జిల్లా కేంద్రంలో రథోత్సవం స్వామిని దర్శించుకునే అదృష్టాన్ని అందించారు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఇందూర్ జిల్లా కేంద్రంలో జగన్నాథ్ ఆలయనిర్మాణానికి స్థలం, ఆలయ నిర్మాణనికి సహకరిస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త అన్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రద్ధానంద్ గంజిలో శుక్రవారం నిర్వహించిన పూరిజగన్నాథ రథోత్సవానికి అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీకృష్ణుడు, సుభద్ర, బల రాముడులకు ప్రత్యేక పూజలు నిర్వహించి గుమ్మడికాయలతో దిష్టితీసి రాత యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు గత కొన్ని సంవత్సరాలుగా ఇస్కాన్ ఆధ్వర్యంలో పూరి జగన్నాథ్ రాథోత్సవాన్ని తలపించేలా మన ఇందూర్ లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పూరిజగన్నాథుని రథయాత్రను దర్శించుకోలేని భక్తులకు ఇందూర్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి రథోత్సవం స్వామిని దర్శించుకునే అదృష్టాన్ని అందించారని అభినందించారు. శ్రీకృష్ణ తత్వాన్ని, మహా భగవత్ సమస్త మానవాళి జీవనానికి గల ప్రాముఖ్యతను గత వారం రోజులుగా భక్తులకు భా సప్తాహం ద్వారా తెలియజేశారని అన్నారు. శ్రీకృష్ణుడు సకల శుభాలను అందించి భక్తుల కష్టాలను తీర్చే స్వామికి దర్శనమిస్తారని అన్నారు. కలియుగంలో పూరిజగన్నాథుని రూపంలో స్వామి భక్తులచే పూజలు అందుకుంటున్నారని, ఆ రథయాత్రలో స్వామిని దర్శించుకోవడం రథసేవ చేయడం మహాభాగ్యమని అన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో పూరిజగన్నాథుని అనుగ్రహంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కేంద్రప్రభుత్వం హిందూ ఆలయాల పునః నిర్మాణానికి పునుకుందని అన్నారు. అందులో భాగంగా పూరి జగన్నాథ్ ఆలయా అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఇందూర్ జిల్లా కేంద్రంలో జగన్నాథ్ ఆలయనిర్మాణానికి స్థలం, ఆలయ నిర్మాణనికి సహకరిస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, ప్రముఖ న్యాయవాది జీ. వీ. కృపాకర్ రెడ్డి, సిద్ద బలరామ్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమగ్ర కీటక యాజమాన్యంపై రైతులకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



మండలంలోని గుడిపల్లి వెంకటాపూర్ గ్రామ రైతులకు శుక్రవారం పత్తిలో సమగ్ర కీటక యాజమాన్యంపై వ్యవసాయ విస్తరణ అధికారి ముత్యం తిరుపతి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ ఆయన మాట్లాడుతూ, పత్తి సాగులో భాగంగా రైతులు పొలం చుట్టూ రక్షక పంటలుగా జొన్న, మొక్కజొన్న వంటి పంటలు రెండు మూడు వరసల్లో నాటినట్లయితే పంటకు కీడు చేసే పురుగుల దాడికి రక్షక పంటలుగా ఉపయోగపడి, ప్రధాన పంటను శత్రువుల భారీ నుండి రక్షిస్తాయని వివరించారు. పత్తిలో ఎరపంటలుగా బెండ, బంతి వంటి పంటలు 10 వరుసలకు ఒక వరుస నాటుకున్నట్టయితే అవి కాయదోలుచు పురుగులను, రసం పీల్చే పురుగులను ఆకర్షించి, పురుగు ఉధృతిని అంచనా వేయడంలో, నివారించడంలో తోడ్పడతాయని తెలిపారు. అదేవిధంగా అంతర పంటలుగా కంది, పెసర వంటి పప్పుధాన్య పంటలు ఐదు నుంచి పది వరుసలకు ఒక వరుస వెతుకు ఉన్నట్లయితే శత్రు పురుగులను ఆకర్షించడమే కాకుండా మిత్ర పురుగులకు సైతం ఆవాసంగా ఉపయోగపడతాయని తెలిపారు. రైతులకు ప్రధాన పంటతో నష్టం వాటిల్లినప్పుడు ఈ అంతర పంటలతో కొంత ఆదాయాన్ని పొందవచ్చునన్నారు. నత్రజని స్థిరీకరణ జరిగి, భూసారం సైతం పెరుగుతుందని తెలిపారు. పత్తి సాగు చేస్తున్న రైతులందరూ ఎర పంటలు, రక్షక పంటలు, అంతర పంటలు సాగుచేసి, పర్యావరణాన్ని కలుషితం కాకుండా కాపాడుతూ, రసాయనిక పురుగు మందులతో జరిగే అధిక ఖర్చులను తగ్గించుకొని, జీవ వైవిధ్యాన్ని పెంపొందించే దిశగా పత్తిని సాగు చేస్తూ, అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈకార్యక్రమంలో రైతులు జుంబిడి రాజన్న, భారతపు తిరుపతి, సలేంద్ర పోషమల్లు, దాడి కుమార్, మల్లేష్ లు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కోదండరాంను సన్మానించిన ఆర్డీవో శ్రీనివాసరావు

**టీఎన్జీవో ఉద్యోగుల సమస్యలపై చర్చించిన..గడియారం శ్రీహరి**



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయానికి విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారుడు ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ శ్రీనివాసరావు, జిల్లా టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా టీఎన్జీవో అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన పలు సమస్యల పైన చర్చించారు. ఎమ్మెల్సీ కోదండరాం సమస్యలపైన సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సాయం చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ శివాజీ,రామచందర్ రావు,పద్మశ్రీ, అరుణ, లక్ష్మి ,రవి కిషోర్, జనార్ధన్, సతీష్, మహేందర్,సదయ్య, స్వప్న రెడ్డి లు పాల్గొన్నారు.

## హెూంగార్డ్సుకు వులెన్ జాకెట్స్ ప్రధానం చేసిన పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

వర్షాకాలం, చలికాలంలో విధుల నిర్వహణ కష్టం అవుతదన్న ముందు జాగ్రత్తలో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య నిజామాబాదులోని 369 మంది హెూంగార్డ్స్ కు వులెన్ జాకెట్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వర్షాకాలం, చలికాలం సమీపిస్తున్న సందర్భంగా ప్రతి ఒక్కరు ఈ వులెన్ జాకెట్స్ ను సద్వినియోగం చేసుకోవాలని, విధినిర్వహణలోనూ క్యారీ చేసి అవసర నిమిత్తం ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డ్స్ విభాగం ఇన్చార్జ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్, వెల్ఫేర్ విభాగం రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

టైమ్స్ ఆఫ్ వార్త
since 2007
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
28-06-2025
4

# ఉత్తమ ఫలితాల సాధన కోసం మెరుగైన విద్యా బోధన

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా చూడాలి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

పదవ తరగతి, ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు రాబట్టేందుకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రెసిడెన్షియల్ బడులు, కాలేజీలు, గురుకులాల్లో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే మెరుగైన బోధన అందించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సాయంత్రం కలెక్టర్ విద్యా శాఖ పనితీరుపై అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్స్, గురుకులాలు, కేజీబీవీల నిర్వహణ తీరుతెన్నులు, గత సంవత్సరం సాధించిన ఫలితాల గురించి కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు సమీపించిన సమయంలో హడావుడి పడకుండా ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధిస్తే, అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. మండల విద్యాశాఖ అధికారులతో, కాంప్లెక్స్ హెచ్.ఎం లతో క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ ప్రభుత్వ బడులలో కార్పొరేట్ కు దీటుగా విద్యా బోధన జరిగేలా చూడాలని జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ ను ఆదేశించారు. గణితం, ఆంగ్లం, సామాన్య శాస్త్రం వంటి సబ్జెక్టులలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తిస్తూ అలాంటి వారిపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని, వారిని సంప్రదించి కాలేజీలలో ప్రవేశాలు పొందేలా చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఆర్థిక పరిస్థితి, ఇతరాత్ర కారణాల వల్ల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరం కాకుండా చూడాలని అన్నారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని తెలిపారు నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించబడిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన మరమ్మతు పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని, అన్ని వసతులు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలలో పూర్తి స్థాయిలో అడ్మిషన్లు జరిగేలా చొరవ చూపాలని అన్నారు. ఈ అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, డీఐఈఓ రవికుమార్, డీఈఓ అశోక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు స్రవంతి, రజనీ, నాగోరావు, రెసిడెన్షియల్ విద్యా సంస్థల ప్రాంతీయ సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాఠశాలలో తాగునీటి ప్లాంట్ ఏర్పాటు...



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం కోనాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల కోసం ఆర్వో తాగునీటి ప్లాంట్ శుక్రవారం ఏర్పాటు చేశారు. నిజాంబాద్ ప్రతిభ హాస్పిటల్ డాక్టర్ మోతిలాల్, మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ రావు, ప్రధానోపాధ్యాయుడు శేఖర్ లు ఆర్థిక సహాయం అందించారు. దాదాపు 35 వేల వ్యయంతో ఈ ప్లాంట్ ప్రారంభించారు. దీనికి సహకరించిన దాతలకు పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలు, తెలిపారు.

## సమస్యల పరిష్కారంలో కేంద్రం విఫలం..



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

జులై 9న కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొంటామని ఆశా కార్యకర్తలు శుక్రవారం రుద్రూర్ పిహెచ్సిలో సిఐటియు ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అ ఏ షా సిద్ధికి కు సమ్మె నోటీస్ అందజేశారు. కేంద్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్క రించడంలో విఫలమైందన్నారు. లేబర్ కోడ్లను రద్దుచేసి, కార్మిక చట్టాలను పునరుద్ధ రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు, ఆశా వర్కర్లు,పాల్గొన్నారు.

## మిర్జాపూర్‌లో రైతుల నిరసన...



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలంలోని మిర్జాపూర్ గ్రామ ఊర చెరువు తూముకు షట్టర్ లేకపోవడంతో నీరంతా వృధాగా పోతుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. సాగు నీరు లేకపోవడంతో 250 ఎకరాల ఆయకట్టు భూమి బీడుగా మారనుందని రైతులు వాపోయారు. ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి అధికారుల పనితీరుపై శుక్రవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టు రైతులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**వివరాలు తెలిస్తే కూకట్ పల్లి పిఎస్ లో తెలియజేయండి..ఎస్ఐ రామకృష్ణ**


టైమ్స్ ఆఫ్ వార్త-6కూకట్ పల్లి



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మూసాపేట ప్రధాన రహదారిలోని శ్రీ కృష్ణ వైన్స్ ఎదురుగా సుమారు 40 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృత దేహం లభ్యమైంది. శరీరంపై ఎటువంటి గాయాలు లేవు, అతను అనారోగ్యం కారణంగా మరణించి ఉండ వచ్చు నని పోలీస్ లు భావి స్తున్నారు..పోలీస్ లు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా వివరాలు తెలిస్తే కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు తెలియజేయండి.

## నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవం

**ఎడపల్లి ప్రజలకు, రైతులకు తరలిరావాలని వడ్డీ మోహన్ రెడ్డి పిలుపు...**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఈనెల 29న నిజామాబాద్‌లో కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా జాతీయ పసుపు బోర్డు కార్యాలయం ప్రారంభం కానుంది.ఈచారిత్రాత్మక కార్యక్రమానికి ఎడపల్లి మండలం ప్రజలు, రైతులు, బీజేపీ కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం ఎడపల్లి మండల కేంద్రంలో బీజేపీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు నిజామాబాద్ ఎంపీ అరవింద్ ఇచ్చిన బాండ్ హామీ ప్రకారం మేరకు నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. ఎంపీ అరవింద్ కృషి వల్ల ఇతర రాష్ట్రాల్లో నెలకొల్పాల్సిన పసుపు బోర్డును నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయమని వడ్డీ మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ బోర్డు ఏర్పాటుతో జిల్లాలోని పసుపు రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, పసుపు పంటకు మరింత మద్దతు లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అమిత్ షా చేతుల మీదుగా జరగనున్న ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం చారిత్రాత్మకమైనదని, రైతుల చిరకాల కోరిక నెరవేరిందని ఆయన అభిప్రాయపడ్డారు.పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలపాలని ఆయన ఎడపల్లి మండల ప్రజలను, ముఖ్యంగా రైతులను కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎడపల్లి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, బీజేపీ బోధన్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ కూరేళ్ల శ్రీధర్, మల్లెపూల శ్రీనివాస్, సూరకిరణ్, వెంకటేష్, ప్రవీణ్ ప్రేమ్ కుమార్, సాయి, వేణు, బాలరాజ్ గౌడ్, రాకేష్ గౌడ్, అరుణ్ ,రాజు,అభిలాష్, వీరేందర్,సుధాకర్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు

## వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్‌కు మహమ్మద్ బాబా



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

2025 - వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ కు నిజామాబాద్ జిల్లాకు చెందిన మహమ్మద్ బాబా ఎంపికయ్యారు. ప్రస్తుతం కామారెడ్డి జిల్లా పోలీసు శాఖలో విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ బాబా ఇటీవల నిర్వహించిన ఎంపికల్లో అద్భుత ప్రతిభ ప్రదర్శించి భారత పోలీస్ అథ్లెటిక్స్ బృందంలో చోటు సాధించాడు. దీంతో 35 ఏళ్ల పై వయసు కేటగిరిలో అథ్లెటిక్స్ విభాగంలో భారత పోలీసు బృందం తరపున ప్రాతినిధ్యం వహించనున్నాడు. అయితే ఈ నెల 27 నుంచి జూలై 6 వరకు యునైటెడ్ స్టేట్స్ లోని బర్మింగ్హాం అలాభామాలో జరిగే 2025 వరల్డ్ పోలీస్ అండ్ ఫైర్ గేమ్స్ లో ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

## జిల్లా జడ్జిని కలసిన మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది శ్యాం బాబు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది ఎం. శ్యామ్ బాబు శుక్రవారం జిల్లా జడ్జి జీ.వి.యన్. భరత లక్ష్మీని మర్యాద పూర్వకంగా కలసి పుష్ప గుచ్చాలు అందజేసి తన ఉత్త ర్వులు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి మంచిగా విధులను మంచి పేరు తీసుకరావా లని అన్నారు. ఈ యనతో జిపి అమిడాల సుదర్శన్, బార్ అసోసియేషన్ సాయి రెడ్డి,ప్రధాన కార్యదర్శి మాణిక్ రాజు,సినియర్ న్యాయవాది జె.వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో సహ చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి.



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

కామారెడ్డి జిల్లా నందు షెడ్యూల్ కులాల సంక్షేమ హాస్టల్లో సమాచార హక్కు చట్టం ం 2005 బోర్డులు ఏర్పాటు చేయాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారికి శుక్రవారం సమాచార హక్కుచట్ట పరిరక్షణ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ లింగమయ్య, జోనల్ ప్రధాన కార్యదర్శి లెగ్గల రాజు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పారదర్శకత్వం, జవాబుదారుతనం ఉండాలని రికార్డులను భద్రపరచాలని అన్నారు.

## గుడిమేట్ లో ఘనంగా పోలేరమ్మ బోనాలు



టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి

గాంధారి మండలంలోని గుడిమెట్ గ్రామంలో శుక్రవారం నాడు గ్రామ ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో పోలేరమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ ఏకతాటిపై నిలిచి, అమ్మవారికి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ..గుడిమెట్ గ్రామ ప్రజలు ప్రతి ఏటా ఆనవాయితీగా వచ్చే పోలేరమ్మ పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారు. ఇందులో భాగంగా, శుక్రవారం ఉదయం నుంచే గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు బోనాలతో, డప్పు చప్పు ళ్లతో ఊరేగింపుగా పోలేరమ్మ ఆలయానికి తరలివచ్చారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి, నైవేద్యాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు అర్ల భోజ రావు ప్రజాప్రతినిధులు, పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ ప్రజలందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బెదిరించి బాండ్లు కొనిపించారు

(మొదటి పేజీ తరువాయి)..

వారంట్ లేకుండా తనిఖీ చేయడానికి తన కార్యాలయానికి వచ్చారని ఫిర్యాదు చేస్తే తిరిగి నాపైనే నాన్ బెయిలబుల్ కేసు పెట్టారని విశ్వేశ్వర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్‌ఎస్ దౌర్జన్యానికి రెండు వారాల పాటు బెంగుళూరులో తలదాచు కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అలాగే తన భార్య సంగీత రెడ్డి ఫోన్ ట్యాప్ చేసి ఆమెను కూడా మానసిక ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణను సిట్ అధికారులు తీవ్రం జాప్యం చేస్తున్నారని, ఈ కేసులో భాగస్వామ్యమయిన ప్రతి ఒక్కరికి శిక్ష పడాలని, ఈ అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తానని ఆయన చెప్పారు. కెసిఆర్, కెటిఆర్‌కు శిక్ష పడితే మళ్లి ఇలాంటి చర్యలు ఎవరూ చేపట్టకుండా ఉంటారని ఆయన పేర్కొన్నారు. కాగా, మెదక్ ఎంపి రఘునందన్ రావు వాంగ్మూలాన్ని సిట్ అధికారులు నమోదు చేసారు.

# నూతన బోర్ వెల్ ప్రారంభం





టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని 24వ వార్డులో శుక్రవారం నూతన బోర్ వెల్ ను కాంగ్రెస్ నేత, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బండి సదానందం యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ, 24వ వార్డులో నీటి ఎద్దడిని నివారించాలని కోరిన వెంటనే చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి నూతన బోర్ వెల్ కు నిధులు మంజూరు చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణ ప్రజలకు ఎలాంటి కష్టాలు ఎదురైనా నేనున్నానంటూ రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లు అండగా ఉంటూ, సమస్యలు పరిష్కరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
28-06-2025


# జులై 1 నుంచి పాఠశాల విద్యార్థులకు కోడిగుడ్డు పెట్టలేము

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

జులై 1 నుంచి పాఠశాల విద్యార్థులకు కోడిగుడ్డు అందించలేమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కు ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి టీ. చక్రపాణి కలిసి వినతి పత్రం సమర్పించారు. మాట్లాడుతూ పోయిన సంవత్సరం అకాడమిక్ ఇయర్ కు సంబంధించి మధ్యాహ్న భోజన ఐదు కోట్ల రూపాయల బకాయిలను చెల్లించలేదని, ఈ విషయమై గత విద్యా సంవత్సరం లో ఎన్నిసార్లు ఆందోళన పోరాట కార్యక్రమాలు చేసినా కార్మికులకు సంబంధించిన బిల్లులు చేసి వాటికి సంబం ధించిన టోకెన్ నెంబర్లు వచ్చిన తర్వాత



కూడా కార్మి కుల ఖాతాల్లో డబ్బులు జమ కాలేదని అన్నారు. ప్రస్తుతం అకా డమిక్ ఇయర్ ప్రారంభమైన తర్వాత పాఠశాల హెడ్మాస్టర్ ల ద్వారా మధ్యాహ్న భోజన కార్మికులపై ఒత్తిడి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన భోజనము పెట్టడంలో భాగంగా రోజుకు రెండు కూరలు, పప్పు చారు, వారానికి మూడు కోడి గుడ్లు పెట్టాలని ఒత్తిడి చేయడం జరుగు తుందన్నారు. కానీ ప్రభుత్వం ఇప్పుడు చెల్లిస్తున్న మెనూ చార్జీలు ఏమాత్రం సరిపోవని, పెరిగిన ధరలకు అనుగుణంగా ఒక విద్యార్థికి కనీసం 25 రూపాయలు ఛార్జ్ చెల్లిస్తే తప్ప భోజనం పెట్టలేని పరిస్థితి ఉందన్నారు. కోడిగుడ్డుకు ఆరు రూపాయలు ఇస్తున్నారని బహిరంగ మార్కెట్లో ఒక కోడిగుడ్డు ధర 7 నుంచి 8 రూపాయలు ఉందన్నారు. వాటితో పాటు కూరగాయల ధరలు పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో గత బిల్లులు రాక అప్పుల ఊబిలో పూరకపోయినా మధ్యాహ్న భోజన కార్మికులకు మళ్లీ మెనూ ప్రకారం భోజనం పెట్టా లంటే ఉన్న ఆస్తులు అమ్ముకునే పరిస్థితి ఏర్ప డిందన్నారు. అయినా ప్రభుత్వం జిల్లాకు రావలసిన ఐదు కోట్ల రూపాయల బకాయి బిల్లును వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో జులై ఒకటో తేదీ నుంచి కోడిగుడ్డు రెండు కూరల్లో ఒకటి మాత్రమే అందిస్తామని స్పష్టం చేశారు. జులై 5వ తేదీ వరకు బిల్లులు రాని పక్షంలో తొమ్మిదవ తేదీన సమ్మె చేస్తామని డీఈఓ దృష్టికి తెచ్చామన్నారు.

# పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

**సిపిఎం నగర కార్యదర్శి బెజుగం సుజాత**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు స్థానిక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని సిపిఎం నగర కార్యదర్శి బెజుగం సుజాత అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ ఇందులో ప్రధానంగా ప్రతి వార్డులో మురికి కాలువలు, మంచినీటి సమస్య, పెన్షన్లు, రేషన్ కార్డు, లేబర్ కార్డ్స్ సమస్య తీవ్రంగా ఉందని వీటి పైన పోరాటాలు చేస్తే తప్ప సమస్యలు పరిష్కారం అయ్యే పరిస్థితి లేదన్నారు. కాబట్టే సిపిఎం పార్టీ ఎలాంటి పిలుపునిచ్చినా ప్రజల పోరాటానికి సిద్ధం కావాలని కోరారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు, నగర కమిటీ సభ్యులు నలవాల నరసయ్య, ఏ. అనిత, బి. అనసూయ, వివిధ వార్డుల పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ డివికె పోరాట స్ఫూర్తికి ఘన నివాళి..





**ఎడపల్లిలో మూడవ వర్ధంతి వేడుకలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం భారత విప్లవ యోధుడు,ఆదర్శ కమ్యూనిస్ట్ నాయకుడు, కార్మిక, విద్యా రంగాలకు చెందిన ప్రముఖుడు కామ్రేడ్ దుర్గపుడి వెంకటకృష్ణ మూడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత అయిన డివికె పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎడపల్లి మండల కేంద్రంలోని ధర్మశాల వద్ద అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్ముల గంగాధర్ డివికె. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో గంగాధర్ మాట్లాడుతూ... డివికె నిస్వార్థ సేవలను కొనియాడారు. బోధన్ మండల పరిధిలోని పెంటకుర్తి గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేస్తున్న సమయంలోనే డివికె పేదల కష్టాలను చూసి చలించిపోయారని, అక్కడి నుంచే కమ్యూనిస్ట్ పార్టీలో తొలితరం నాయకుడిగా సుమారు 50 సంవత్సరాలు సేవలందించారని గుర్తుచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, పేదల విముక్తి కోసం, కార్మికుల హక్కుల కోసం అనేక పోరాటాలలో డివికె చురుకుగా పాల్గొన్నారని గంగాధర్ తెలిపారు. రాష్ట్రస్థాయి కార్యదర్శిగా కూడా ఆయన చేసిన సేవలు అనన్యసామాన్యమైనవని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో డివికె. మరణించడం విప్లవ ఉద్యమానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా, డివికె. ఆశయ సాధన దిశగా ముందుకు సాగుతామని నాయకులు, కార్యకర్తలు ప్రతిజ్ఞ చేశారు. కార్మికుల హక్కుల కోసం, పేద ప్రజల, రైతుల సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని వారు పునరుద్ఘా టించారు.డివికె పోరాట స్ఫూర్తిని భావి తరాలకు అందించాలని వారు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంతా మండల నాయకులు కాశ రవి, శ్రీపతి, మల్లేష్, చింతల పోశెట్టి, ఆలూరి లక్ష్మణ్, రెంజల్ పోశెట్టితో పాటు పలువురు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ నాయకులకు రాష్ట్ర పదవులు వరించడం హర్షనీయం

**అభయ హస్తం కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్**

**రాంభూపాల్, రామకృష్ణ లను సన్మానించిన అభయ హస్తం కాలనీ అభివృద్ధి కమిటీ**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ నాయకులకు రాష్ట్రంలో మంచి పదవులు రావడం హర్షించదగ్గ విషయం అని అభయ హస్తం కాలనీ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి మల్యాల గోవర్ధన్ అన్నారు. అందులో భాగంగా కొత్తగా ప్రకటించిన టిపిసిసి ఆఫీస్ బేరర్ లలో నగర కేంద్రానికి చెందిన రాంభూపాల్ కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా,రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ సంఘం కమిటీ సభ్యులుగా రామకృష్ణను పార్టీ సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ తో కలిసి అభయ హస్తం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో జ్ఞాపికను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మా నించారు .రాష్ట్ర పార్టీలో జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వడం పార్టీని బలోపేతం చేస్తున్న దానికి నిద ర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో అభయ హస్తం కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు మున వార్, నర్సింగ్,తుకారాం,రహమాత్,రాజు,రజాక్,హాసన్,సాహెబ్ రావ్, రిజ్వాన్, పాల్గొన్నారు.

# ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ నుండి శుభవార్త

**టి.జి.బి మేనేజర్ అనూష**


టైమ్స్ ఆఫ్ వార్త -కామారెడ్డి /గాంధారి

కామారెడ్డి జిల్లాలోని అన్ని మండలాల ప్రాంత ప్రజలకు శుభవార్త ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్( భారతదేశపు నమ్మకపు సంస్థ ) అని తెలంగాణ గ్రామీణ మేనేజర్ అధికారిని అనూష తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్మార్ట్ స్కాలర్ ప్లేస్ ట్రిపుల్ బెనిఫిట్ ప్లాన్ ఉందని,అలానే చిల్డ్రన్ ఎడ్యుకేషన్, మ్యారేజ్ ప్లాన్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ట్రిపుల్ బెనిఫిట్ గల పాలసీ స్మార్ట్ స్కాలర్ ప్లస్ ఈ పాలసీదారునికి ఏడాది ప్రీమియం 10 రేట్లు సహజ బీమా 10 రేట్లు అంగవైకల్య భీమా 22 ప్రమాద బీమా ఉంటుందని ఆమె అన్నారు. ప్రీమియం మాఫీ సౌకర్యం కలదు. అనగా పాలసీదారునికి రిస్కు లేదా అంగవైకల్యం జరిగినప్పుడు వెంటనే ఇన్సూరెన్స్ డబ్బులు నామినేకి చెల్లించడంతోపాటు తరువాత కట్టాల్సిన ప్రీమియం మాఫీ చేయబడును పాలసీ కొనసాగ పడుతుందని అని ఆమె పేర్కొన్నారు. పాలసీ మెచ్యూరిటీ సమయంలో మొత్తం డబ్బులు చైల్డ్ కు చెల్లించబడుతుందని ఆమె అన్నారు. వచ్చే నెల నుండి ప్రీమియం 5 సంవత్సరాల నుండి 8 సంవత్సరాల పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ నెలలో పాలసీ తీసుకుంటే మూడు సంవత్సరాల ప్రీమియం ఆదా చేసుకోవచ్చని ఆమె సూచించారు. ముఖ్య ప్రయోజనలు కుటుంబం కోసం ఫ్లాట్ ప్రీమియం, మొత్తం భీమా ఆప్షన్స్, ఆసుపత్రిలో చికిత్స కొరకు చేరిన రోగికి, క్యాపింగ్ లేని గది అద్దెకు, ఆయుష్ చికిత్స ప్రయోజనాలు ఉంటాయని ఆమె పేర్కొన్నారు.పాలసీ తీసుకునే ముందు ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ పూర్తి వివరాలు, నిబంధనలు, షరతులు చూసుకొని సమీపంలో ఉన్న బ్రాంచ్ ని సంప్రదించాలని ఆమె కోరారు.

# ఇంజనీరింగ్ కళాశాల ఫీజుల పెంపు విషయంలో సీఎం తీరును స్వాగతిస్తున్నాం

**స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ కళాశాల ఫీజుల పెంపు వ్యవహారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కఠినంగా వ్యవహరిస్తూ, ఎట్టి పరిస్థితుల్లో ఫీజుల పెంపు విషయాన్ని ఒప్పుకునేది లేదని తేట తెల్లం చేయడం పట్ల ముఖ్యమంత్రి నిర్ణయాన్ని సమర్థిస్తూ స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహిరంగ లేఖ రాయడం జరిగింది. ఆ లేఖలో ఇంజనీరింగ్ కళాశాలలకు అనుమతులు మంజూరు చేస్తున్న విశ్వవిద్యాలయాలు మళ్లీ ఇంజనీరింగ్ కళాశాలలను తనిఖీలు నిర్వహించాలని, నిజనిర్ధారణ కమిటీల రిపోర్టులను పబ్లిక్ డొమైన్ లో ఉంచాలని, ధనార్జనే ధ్యేయంగా తప్పుడు ధృవ పత్రాలను సమర్పించిన కళాశాలల అనుమతులను రద్దు చేయాలని, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులకు అంగీకరించినటువంటి కళాశాలలను మాత్రమే ఈఏ పి సి ఇ టి కౌన్సిలింగ్ ప్రక్రియకు అనుమతించాలని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు జవ్వాజి దిలీప్ మరియు రాహుల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే అధికం గా ఉన్న ఇంజనీరింగ్ ఫీజుల కారణంగా ఇంజనీరింగ్ విద్య పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు గ్రామీణ విద్యార్థులకు దారిద్ర్య రేఖ కు దిగువ ఉన్న విద్యార్థులకు ఒక అందని ద్రాక్ష లాగా మారింది. అదేవిధంగా గత మూడు సంవత్సరాలుగా నిర్వహించినటువంటి నిజ నిర్ధారణ కమిటీల నివేదికలను టీ ఏ ఎఫ్ ఆర్ సీ అధికారులు సంబంధిత విశ్వవిద్యాలయాల నుండి తెప్పించుకొని, ఈ ఫీజుల పెంపు విషయం కై ఆయా ఇంజనీరింగ్ కళాశాలలు సబ్మిట్ చేసినటువంటి ధ్రువ పత్రాలను, నివేదిక లను సైతం కంపేర్ చేసి విచారణ జరపాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా ఏవైతే నిజ నిర్ధారణ కమిటీల నివేదికలు ఉన్నాయో, ఆయా నివేదికలను ఎప్పటికప్పుడు విద్యార్థులకు అందరికీ అందుబాటులో ఉంచాలని కోరడం జరిగింది. కొన్ని ఇంజనీరింగ్ కళాశాలలు తప్పుడు ధ్రువ పత్రాలు సమర్పించాయని సాక్షాత్తు ముఖ్యమంత్రి, భావిస్తున్న తరుణంలో, మళ్లీ ఇంజనీరింగ్ కళాశాలలను ఆకస్మిక తనిఖీలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్ణయించినటువంటి ఫీజులకు అనుమతించిన కళాశాలల్ని మాత్రమే ఈ ఏపిసి ఇ టి ప్రక్రియలో అందుబాటులో ఉంచాలని, టిఎఫ్ఆర్సికి తప్పుడు ధృవ పత్రాలు సమర్పించిన కళాశాల అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు దుర్గాప్రసాద్, సాగర్ నాయక్, సాయికుమార్, చందు, సుజయ్, రంజిత్, ఉదయ్, విశాల్, ధనుంజయ్, ఆనంద్ ,హేమంత్ సిద్ధార్థ, విద్యార్థి నాయకురాలు సంగెం సిరి, లక్ష్మి, హర్షిత, శ్రావ్య తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ గ్రాప్లింగ్ రెజ్లింగ్ మెడలిస్ట్ నేహాకు ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్






నిజామాబాద్ జిల్లాకు చెందిన షేక్ నేహా వరల్డ్ గ్రాఫిలింగ్ రెజ్లింగ్ పోటీలలో మెడల్స్ సాధించిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఫ్లోర్ లీడర్, నిర్మల్ నియోజకవర్గ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. నిజామాబాద్ జిల్లాలోని మంచిప్ప గ్రామానికి చెందిన నేహా ఇటీవల కజకిస్తాన్ లో జరిగిన 2025 వరల్డ్ కప్ ఛాంపియన్షిప్ పోటీలలో భారత బృందం తరపున ప్రాతినిధ్యం వహించింది. 71 కేజీల వ్యక్తిగత శరీర బరువు కేటగిరీలో తలపడిన నేహా నోగీ లో గోల్డ్ మెడల్, గీ లో సిల్వర్ మెడల్ సాధించింది. ఈ సందర్భంగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో జిల్లా భారతీయ జనతా పార్టీ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నేహాను శాలువాతో సత్కరించి మెడల్స్ బహూకరించారు.

# ఐఏఎంసీకి భూమి కేటాయింపు రద్దు

(మొదటి పేజీ తరువాయి)..

కోర్టులపై కేసుల భారం తగ్గుతుందని, ఇందులో ప్రజాహితం ఉన్నందునే ప్రభుత్వం భూమి/నిధులు ఇవ్వాలనే నిర్ణయం తీసుకుందన్నారు. కోర్టులపై కేసుల పెండెన్సీ తగ్గించేందుకు ప్రత్యామ్నాయ పరిష్కార వివాదానికి ప్రాధాన్యం ఇవ్వాలనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఐఏఎంసీ ట్రస్ట్‌లో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయశాఖ మంత్రితోపాటు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తులు ట్రస్టీలుగా ఉన్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం కేటాయించిన నిధుల్లోఒక్క రూపాయి దుర్వినియోగం కాలేదన్నారు. ఈ విధంగా గత జనవరి 28న జరిగిన తుది వాదనల తర్వాత పిటిషన్లను అనుమతిస్తూ హైకోర్టు తీర్పు వెలువరించింది. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలంటూ రాష్ట్ర ప్రభుత్వ అడ్వొకేట్‌ను హైకోర్టు కోరింది. మున్సిపల్ సంస్థల పాలకవర్గాలకు గడువు ముగిసిన ప్పటికీ ఎన్నికలు ఎందుకు నిర్వహించలేదో, ఎప్పుడు నిర్వహిస్తారో తెలియజేయాలని ఆదేశించింది. గత మార్చి 25న నిర్మల్ మున్సిపాలిటీ పాలకవర్గం గడువు ముగిసిన తర్వాత ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ ఎలక్షన్ కమిషన్‌లు చర్యలు తీసుకోవడం లేదంటూ అదే మున్సిపాల్టీలోని నటరాజ్‌నగర్‌కు చెందిన వ్యవసాయదారుడు సముందర్ పెల్లి రాజేందర్ వేసిన పిటిషన్‌ను జస్టిస్ బి.విజయసేన్‌రెడ్డి శుక్రవారం విచారించారు. ప్రభుత్వం నుంచి వివరాలు తెలుసుకుని చెప్పేందుకు సమయం కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరగా రెండు వారాల్లోగా వివరణ ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను జులై 11కి వాయిదా వేశారు.



# ఇరాన్ నుంచి 4400 మంది భారతీయుల తరలింపు

జూన్ 18 ప్రారంభించిన ఆపరేషన్ సింధు కింద ఇప్పటి వరకు 4400 మంది భారతీయులను ఇరాన్ నుంచి భారత్ తరలించింది.ఇందుకు 19 ప్రత్యేక విమానాలను నడిపింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కారణంగా భారతీయులను ఇలా తరలించినట్లు భారత విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది. తాజాగా 173 మంది భారతీయలు ఇరాన్ నుంచి ఢిల్లీకి గురువారం రాత్రి చేరుకున్నారు. ఈ విషయాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తన 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపింది. భారతీయుల తరలింపు వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ 'ఎక్స్' వేదికలో పంచుకున్నారు. అది కూడా యెరావన్ నుంచి విమానం వచ్చాక.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
శనివారం,
28-06-2025
6

# స్థానిక ఎన్నికల సమరంలో ముదిరాజులు సత్తా చాటాలి

- అధిక సంఖ్యలో జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాలను ముదిరాజ్ లు కైవసం చేసుకోవాలి
- మలిదశ ఉద్యమ నేపధ్యంలో ఊపిరిలూదుకున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా...
- రాష్ట్ర వ్యాప్త ముదిరాజ్ బంధువుల స్థితిగతుల మార్పు కొరకు ఏర్పడ్డదే తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా...
- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి ఉప సభాపతి డాక్టర్ బండ ప్రకాశ్ ముదిరాజ్



**వరంగల్,జూన్ 27,టైమ్స్ ఆఫ్ వార్త:** ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశమును జిల్లా అధ్యక్షుడు పొన్న మొగిలి ముదిరాజ్, ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ల అధ్యక్షతన దుగ్గొండి మండలం గిర్నిబావి గ్రామంలోని వందన గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసనమండలి ఉపసభాపతి డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను ముదిరాజ్ కుల బంధువులు శాలువాలతో, గజమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... మలిదశ ఉద్యమ నేపథ్యంలో ఊపిరి లూదుకున్నది తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండా అని, రాష్ట్ర అవతరణ అనంతరం సంఘం గా ఏర్పడి రాష్ట్ర వ్యాప్త ముదిరాజ్ బంధువుల స్థితిగతుల మార్పుకొరకు, ఆర్థిక పరిపుష్టికొరకు, ఆత్మగౌరవ స్వాళంబన కొరకు, నిత్యం అనేకానేకా కార్యక్రమాలను చేపడుతూ అహర్నిశలు కృషి చేస్తూన్నదని ఉదాహరిస్తూ జాతి బిడ్డల సహకారంతో, రాష్ట్ర కమిటీ, జిల్లా, మండల కమిటీ ల సహకారం తో ఎంతో వృద్ధిని సాధించిందని అన్నారు. ముదిరాజ్ లను బిసిఎ సాధన కోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామం నుండి కదిలి మండలకేంద్రాలలో ఎం.ఆర్.ఓ. లకు వినతి పత్రాలను సమర్పించిన విషయాన్నీ గుర్తు చేసుకుంటూ వారందరికి అభినందనలు తెలియ చేస్తున్నానని, అదే స్ఫూర్తిని భవిష్యత్ లో కొనసాగిస్తూ ముందుకు సాగాలని పిలునిచ్చారు.

### రాబోయే స్థానిక ఎన్నికల సమరం లో ముదిరాజుల సత్తా చాటాలి

రాబోయే స్థానిక ఎన్నికల సమరంలో ముదిరాజుల సత్తా చాటాలని తెలియచేస్తూ రాబోయే రోజుల్లో అధిక సంఖ్యలో సర్పంచ్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలను ముదిరాజ్ బిడ్డలు కైవసం చేసుకునే లా పక్కా ప్రణాళిక తో ముందుకు సాగాలని, స్థానిక ఎన్నికలే రాబోయే ముదిరాజ్ తరాలకు అధిక శాతం ఎమ్మెల్యే స్థానాల గెలుపుకు పునాదులుగా నిలుస్తాయని అన్నారు. ఇప్పటికే ముదిరాజులు మన జనాభా ప్రాతిపదికన అధిక ఎమ్మెల్యే స్థానాలను పొందాల్సి ఉండగా, చట్ట సభల్లో అవకాశాలకోసం పార్టీల వెంబడి పరుగెత్తి, ప్రయత్నించాల్సిన పరిస్తుతులలోకి మనం నెట్టివేయబడ్డామని, ఇకనైనా మేల్కొని మన వాటా మనమే సాధించుకోవల్సింది గా కోరుతున్నానని అన్నారు. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ల సమన్వయంతో పనిచేస్తూ, మన జాతి బిడ్డల గెలుపుకు కృషి చేయాలనీ, ఆవిధంగా పక్కా ప్రణాళికలతో చర్యలు చేపట్టాలని జిల్లా ముఖ్యనాయకులకు ఆయన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్ ముదిరాజ్, ఉమ్మడి వరంగల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోనెల రవీందర్ ముదిరాజ్, హనుమకొండ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు బుస్స మల్లేశం ముదిరాజ్, వరంగల్ మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు చొప్పరి సోమయ్య ముదిరాజ్, మాజీ అధ్యక్షుడు జినుకల కొమ్మాలు, నెక్కొండ ఎఎంసి మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, జనగామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నీల రాజు ముదిరాజ్, టీ.ఎం.ఎం.ఎస్. గ్రేటర్ వరంగల్ నగర అధ్యక్షుడు భయ్య స్వామి ముదిరాజ్, టీ.ఎం.ఎం.ఎస్. జిల్లా ప్రధానకార్యదర్శి నీరటి సదానందం ముదిరాజ్, యువత జిల్లా అధ్యక్షుడు పోలు అమర్ ముదిరాజ్, యువత జిల్లా ప్రధాన కార్యదర్శి గుండ రాకేష్ ముదిరాజ్, సంగినేని బీంరాజ్, సుంకరి సాంబయ్య, సుంకరి స్వామి, పిట్టల భాస్కర్, పిట్టల కుమార స్వామి, పిట్టల రమేష్, సుంకరి బిక్షపతి, అంబటి ఎల్లస్వామి, కిషోర్, ముద్రబోయిన వెంకన్న, సుధాకర్, వివిధ మండలాల, గ్రామాల ముదిరాజ్ కుల బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# సర్కార్ నిర్లక్షంతో ప్రాజెక్టులు పడావు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



కాంగ్రెస్ ప్రభు త్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందని మాజీ మం త్రి,బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీశ్‌రావు ఎక్స్ వేదికగా విమర్శించారు. ప్రతిపాదిత ప్రాజెక్టుల నిర్మాణ ప నులు ముందుకు పోక, ఉన్న ప్రాజెక్టుల నిర్వహణ లేక, కొత్త ప్రాజెక్టుల ఆలోచన రాక తెలంగాణ సాగు నీటి రంగం సంక్షోభంలోకి వెళ్తున్నదని పేర్కొన్నారు.తెలంగాణ నీటి రంగానికి అత్యంత ప్రా ధాన్యం ఇచ్చి, సాగును బాగు చేసిన ఘనత కెసిఆర్‌ది అయితే, ప్రాజెక్టులను పడావు పెట్టి, నిర్వహణ గాలికి వదిలి ఎపికి నీళ్లు వదులుతున్న ఘనత రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. ఏడాదిన్నర పాలనలో జరిగిన ప్రాజెక్టుల ప్రమాదాలు, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనాలు అంటూ పలు ఘటనలు ఉదహరించారు. ఖమ్మంలో పెద్దవాగు కొట్టుకుపోయింది, నల్లగొండలో సుంకిశా ల కుప్ప కూలింది, పాలమూరులో వట్టెం పంప్ హౌజ్ జలమయమైంది, ఎస్ఎల్‌బిసి కుప్ప కూలింది. జోగులాంబ గద్వాల్‌లో జూరాల ప్రాజెక్టు గేట్ల రోప్స్ తెగిపోయాయి, సంగారెడ్డిలో మంజీర డ్యాం అప్రాన్ వరద దాటికి కొట్టుకుపోగా, పియ్యర్స్‌లలో పగుళ్లు వచ్చాయని తెలిపారు. పాలన వైఫల్యం, కాంగ్రెస్ చేతగాని తనం వల్లే ఇన్ని ప్రమాదాలు జరిగాయని, ఇవేవి ఎన్‌డిఎస్‌ఎకు కనిపించవు, వినిపించవు అని మండిపడ్డారు. మేడిగడ్డ కుంగిన వెంటనే ఎన్‌డిఎస్‌ఎకు లేఖ రాసిన కిషన్ రెడ్డి, కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రాజెక్టుల ప్రమాదాలు ఎందుకు కనిపించడం లేదు..? అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 85 పియ్యర్స్ ఉంటే అందులో ఒక పియ్యర్ కుంగిపోతే మొత్తం ప్రాజెక్టే కుప్ప కూలిందని ప్రచారం చేసిన రేవంత్ రెడ్డి, ఏడాదిన్నరలో జరిగిన ఘటనలకు ఎవరు బాధ్యులు..? అని నిలదీశారు. కాళేశ్వరంపై ఏడుస్తూ కాలం వెల్లదీయడం తప్ప, ఏడాదిన్నరగా మీరు చేసిందేం ఉందని సిఎంను అడిగారు. ఒక చెరువు తవ్వింది లేదు, ఒక్క చెక్ డ్యాం కట్టింది లేదు, ఒక్క ఎకరాలకు కొత్తగా నీరు ఇచ్చింది లేదు అని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే కొత్తగా ఆరు లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు అందిస్తామని చెప్పి, ఆరు వేల ఎకరాలకు కూడా ఇవ్వలేదని అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సాధించిన తెలంగాణలో మళ్లా నీళ్ల కోసం, నిధుల కోసం, నియామకాల కోసం కొట్లాడాల్సిన పరిస్థితి రేవంత్‌రెడ్డి తెచ్చారని మండిపడ్డారు. నీళ్లు: బనకచర్ల ద్వారా ఏపీ తరలించే కుట్ర, నిధులు: ఏపీకి తరలివెళ్తున్న కేంద్ర నిధులు, నియామకాలు: నోటిఫికేషన్ల కోసం విద్యార్థులు రోడ్లెక్కే పరిస్థితి వచ్చిందంటూ విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా కళ్లు తెరిచి తెలంగాణకు ప్రాణాధారం అయిన సాగునీటి రంగాన్ని ఆయన రాజకీయ అజెండాలకు బలి చేయవద్దంటూ హితవు పలికారు. మేడిగడ్డపై దుష్ప్రచారం ఆపేసి, ఇకనైనా ప్రాజెక్టుల నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు. తెలంగాణ ప్రజలు రేవంత్‌రెడ్డి రోత మాటలతో పాటు, ఆయన చేతగాని తనాన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# న్యాయ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

- కోల్‌కతాలోని లా కాలేజీ ఆవరణలోనే ఘాతుకం
- దారుణ ఘటనను వీడియోగా చిత్రీకరించిన నిందితులు
- అఘాయిత్యానికి పాల్పడిన ముగ్గురిలో ఒకరు తృణమూల్ కాంగ్రెస్ విద్యార్థి విభాగం నేత మిగిలిన ఇద్దరు ప్రస్తుత విద్యార్థులు
- ఆర్‌జికర్ ఘటన తరహాలోనే అమానుషం అక్కడ డాక్టర్.. ఇక్కడ కాబోయే లాయర్
- బాధితులు బిజెపి, టిఎంసి మధ్య రగిలిన రాజకీయ చిచ్చు

**కోల్‌కతా :** ఆర్‌జి కర్ ఆస్పత్రి ఘటన మరిచిపోకముందే పశ్చిమ బెంగాల్‌లో మరో దారుణం జరిగింది. దక్షిణ కోల్‌కతాలోని న్యాయ కళాశాల ఆవరణలో 24 సంవత్సరాల విద్యార్థినిపై ముగ్గురు వ్యక్తులు సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. నిందితులు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు.దుండగుల్లో ఇద్దరు సీనియర్ విద్యార్థులు కాగా, మరొకడు ఇక్కడ కాలేజీలో పనిచేసే ఉద్యోగి. ఇతడు అధికార పార్టీ టిఎంసి విద్యార్థి విభాగం నేత అని వెల్లడైంది. నిందితులను పోలీసులు కోర్టులో ప్రవేశపెట్టగా న్యాయస్థానం కస్టడీకి అప్పగించింది. ఈ నేరంలో ఓ వ్యక్తిని ప్రధాన నిందితుడుగా గుర్తించారని పోలీసు వర్గాలు శుక్రవారం తెలిపాయి. పెళ్లికి నిరాకరించినందుకే ఈ దారుణానికి ఒడిగట్టినట్లు ప్రాథమికంగా తెలిసింది. అరెస్టు అయిన వారిలో ఒకడైన మనోజిత్ మిశ్రా టిఎంసి నేతగా చెబుతున్నారు. ఈ నెల 25 రాత్రి 7 నుంచి 7.30 గంటల మధ్యంలో దుండగులు కాలేజీలోని గార్డు రూంలోనే అకృత్యానికి పాల్పడ్డారని పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. అత్యాచార ఘటనను నిందితులు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించారు. ఆరు నెలల క్రితం స్థానిక ఆర్‌జి కర్ వైద్య కళాశాలో ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగింది. ఇది దేశవ్యాప్త సంచలనానికి దారితీసిన సంఘటన తెలిసిందే.

అసలేం జరిగింది? : న్యాయ విద్య అభ్యసిస్తున్న బాధితురాలు బుధవారం మధ్యాహ్నం కస్బాలోని తన కాలేజీకి మధ్యాహ్నం 12 గంటలకు వచ్చింది. పరీక్షల సంబంధిత ఫారమ్ దాఖలు చేయడానికి సిద్ధం అయింది. ముందుగా కాలేజీ యూనియన్ రూంలో కూర్చుంది. మధ్యాహ్నం వరకూ కాలేజీలోనే ఉండాలని కాలేజీలో పనిచేస్తున్న ప్రధాన నిందితుడు యువతికి చెప్పాడు. ఈ లోగా ప్రధాన నిందితుడు ప్రధాన ద్వారం మూసివేయించాడు. తరువాత ఆమెను అక్కడి సెక్యూరిటీ గార్డు గదికి తీసుకువెళ్లి అఘాయిత్యం జరిపారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు మనోజిత్ మిశ్రా కాగా మిగిలిన ఇద్దరు జయిబ్ అహ్మద్ (19), ప్రమీత్ ముఖర్జీ (20) అని పోలీసు కథనం ప్రకారం వెల్లడైంది. దుండగులు అత్యంత పైశాచికంగా యువతిపై రెండు గంటల పాటు దారుణ రీతిలో చేష్టలకు దిగారు. యువతి స్థానిక కస్బా పోలీసు స్టేషన్‌లో గురువారం ఫిర్యాదు చేసింది.

### కాళ్ల మీద పడ్డా కనికరించలేదు: బాధితురాలు

దాదాపు నాలుగు గంటల పాటు కిరాతకులు తనకు నరకం చూపారని బాధితురాలు వాపోయింది. ప్రధాన నిందితుడి కాళ్లు పట్టుకున్నా వినలేదని, పైగా ఏం ఫర్వాలేదు పెళ్లి చేసుకుంటానని వెటకారానికి దిగాడని తెలిపింది. తనకు స్నేహితుడితో పెళ్లి నిశ్చయం అయిందని, తనను వదిలిపెట్టాలని ప్రాధేయపడినా తరువాత ప్రధాన నిందితుడు మరింత రెచ్చిపోయాడని, తనకు చివరికి ఓ దశలో శ్వాస తీసుకోవడం కూడా కష్టం అయిందని ఫిర్యాదులో వాపోయింది. ఇన్‌హేలర్ కావాలని కోరితే కాసేపటి తర్వాత నిందితుల్లో ఒకడు తెచ్చి ఇచ్చాడని వివరించింది. సాయంత్రం నాలుగు తరువాత తాను బయటపడ్డానని తెలియచేసింది.

రాష్ట్రంలో రాజకీయ దుమారం : ఇప్పుడు జరిగిన దారుణ ఘటనతో పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ దుమారం చెలరేగింది. ఇది సిగ్గుచేటు ఘటన అన్నారు. ప్రతి విద్యాసంస్థల్లోకి పోలీసులను పంపించి, అందరినీ రక్షించలేం కదా అని వ్యాఖ్యానించారు. కాగా ప్రధాన నిందితుడు టిఎంసి ఎంపి , మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీతో కలిసి ఉన్న పలు ఫోటోలను బిజెపి విడుదల చేసింది. మేనల్లుడి సన్నిహితుడు నేరానికి పాల్పడితే ఇక సిఎం ఈ లా విద్యార్థినికి ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు. కాలేజీలో జరిగిన ఘటనపై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. దుండగులపై కఠిన చర్యలకు డిమాండ్ చేసింది.

# సీఎం కాన్వాయ్‌లోని 19 కార్లు ఒకేసారి బ్రేక్‌డౌన్.. ఎందుకంటే

**భోపాల్:** మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రయాణిస్తున్న కాన్వాయ్‌కు మార్గమధ్యంలో అనూహ్యమైన ఇబ్బందులు తలెత్తాయి. దీంతో కాన్వాయ్‌లోని 19 వాహనాలు ఒకదాని వెంట మరొకటి రోడ్డుపైనే నిలిచిపోయాయి. ముఖ్యమంత్రి షెడ్యూల్ ప్రకారం రత్నాలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమానికి శుక్రవారంనాడు బయలుదేరారు. కొంతదూరం వెళ్లాక 19 ఎస్‌యూవీలతో కూడిన కాన్వాయ్‌లో సమస్యలు తలెత్తాయి. వాహనాలు జర్క్‌లు ఇస్తూ నిలిచిపోయాయి. వాహనాలను నెట్టే ప్రయత్నం చేసినప్పటికీ అవి స్టార్ట్ కాలేదు. దీంతో మరో ప్రత్యేక వాహనంలో సీఎం ముందుకు సాగారు. సీఎం కాన్వాయ్‌లోని వాహనాలు రోడ్డుపైనే మొరాయించడానికి స్థానిక పెట్రోల్ పంప్‌లో డీజిల్ కల్తీ కావడమే కారణంగా అధికారులు అనుమానిస్తున్నారు. తొలుత ఒకటి, రెండు కార్లలో సమస్య తలెత్తినా ఆ తర్వాత అన్ని వాహనాలు నిలిచిపోయినట్టు కాన్వాయ్ డ్రైవరు శుభం వర్మ తెలిపారు. స్థానిక పెట్రోల్ పంప్‌లో 350 లీటర్ల డీజిల్ నింపామని, అయితే కల్తీకి అవకాశమే లేదని సిబ్బంది చెబుతున్నారని పేర్కొన్నారు. కాగా, స్థానిక యువకుడు ఒకరు ఇదే పెట్రోల్ పంప్ నుంచి నింపుకున్న డీజిల్‌లో వాటర్ లేయర్లు కనిపించడంతో డీజిల్ శాంపుల్స్ సేకరించిన ఫుడ్ అండ్ సివిల్ సప్లై అధికారులు వెంటనే తనిఖీలు చేపట్టారు. ఆ శాంపుల్స్‌లో నీళ్లు కలిసినట్టు గుర్తించారు. దీనిపై మరింత విచారణ జరిపి సమగ్ర నివేదకను రత్లాం కలెక్టర్‌కు అందజేస్తామని ఫుడ్ డిపార్ట్‌మెంట్ అధికారి ఆనంద్ గోలే తెలిపారు. ప్రస్తుతం పెట్రోల్ పంప్‌ను అధికారులు సీజ్ చేశారు.

# టీవీ యాంకర్ స్వేచ్ఛ బలవన్మరణం



తెలుగు న్యూస్ ఛానల్ యాంకర్ గా పనిచేస్తున్న స్వేచ్ఛ ఆత్మహత్య చేసుకుంది. చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ జవహర్ నగర్ లో తాను నివసిస్తున్న ఇంటిలోనే శుక్రవారం రాత్రి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని స్వేచ్ఛ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు శంకర్, శ్రీదేవిలతో కలిసి కొన్నిరోజుల క్రితం వరకు రాంనగర్ వైఎస్సార్ పార్క్ సమీపంలోని ఒక ఇంట్లో ఉన్న స్వేచ్ఛ ఇటీవలే జవహర్ నగర్ లోని ఇంటికి మారింది. చిక్కడపల్లి ఏసిపి రమేష్ కుమార్, ఇన్‌స్పెక్టర్ రాజు నాయక్ ఘటనా స్థలాన్ని సందర్శించి స్వేచ్ఛ ఆత్మహత్యకు దారితీసిన కారణాలను అన్వేషిస్తున్నారు.

# రాష్ట్రంలో కొత్త ఇంజనీరింగ్ సీట్లు 720

రాష్ట్రంలో పలు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఈ విద్యాసంవత్సరం అదనంగా 720 సీట్లు అందుబాటులోకి వచ్చాయి. శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో కొత్తగా 240 సీట్లు అందుబాటులోకి రాగా, అందులో 60 సీట్లు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, 60 సిఎస్‌సి(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), 60 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, 60 ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి. అలాగే పాలమూరు యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీలో 180 సీట్లు అందుబాటులోకి 60 సీట్లు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, 60 సిఎస్‌సి (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్), 60 సిఎస్‌ఇ(డాటా సైన్స్) సీట్లు ఉన్నాయి. అదేవిధంగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆఫ్ తెలంగాణగా అప్‌గ్రేడ్ అవుతున్న కొత్తగూడెం యూని వర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజీలో 300 సీట్లు అందుబాటులోకి రాగా, 60 సీట్లు కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్, 60 ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, 60 ఎలక్ట్రానిక్స్ అండ్ క మ్యూనియేషన్ ఇంజనీరింగ్, 60 ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, 60 మైనింగ్ ఇంజనీరింగ్ సీట్లు ఉన్నాయి.

# డేంజర్ జోన్‌లో మంజీరా బ్యారేజీ

### మరమ్మతుల్లేక తుప్పుపట్టిన గేట్లు
### మేడిగడ్డ తరహాలో కొట్టుకుపోయిన బరాజ్
### ఐదు జిల్లాలకు తాగునీరు.. లక్షల ఎకరాలకు సాగునీరు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :** ఎంతో చరిత్ర కలిగిన మంజీరా బ్యారేజీ డేంజర్ జోన్‌లో పడింది. డ్యాం భద్రత, పరిరక్షణ బాధ్యతను ఇరిగేషన్ శాఖ విస్మరించింది. ప్రభుత్వాలు సైతం కొత్త ప్రాజెక్టులతో పాత ప్రాజెక్టుల్ని పెద్దగా పట్టించుకోవడం లేదు. నిర్లక్ష్యం ఖరీదుగా మంజీరా డ్యాం కూడా మేడిగడ్డ తరహాలోనే బరాజ్ అప్రాన్ కొట్టుకుపోయి దిగువ భాగంలో గుంతలు పడ్డాయి. క్రస్ట్ గేట్లకు మరమ్మతుల్లేని ఫలితంగా అవన్నీ తుప్పు పట్టిపోయాయి. గత సీజన్ వరదల్లో 8వ గేట్ మొరాయించింది. సుమారు 15 కిలోమీటర్ల మేర చెట్లు పెరగడం వల్ల కట్టలు బలహీన పడ్డాయి. ఫలితంగా స్పిల్‌వే కొంత మేర దెబ్బతిన్నది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టుల నిర్వహణపై నివేదిక ఇవ్వాలని కోరడంతో స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ బృందం అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. అయినా ఇంత వరకు ఇరిగేషన్ అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ప్రాజెక్టును నిర్లక్ష్యం చేస్తే మరింత ప్రమాదం జరిగే అవకాశముందని నిపుణులు హెచ్చ రిస్తు న్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఇరిగేషన్ ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని డ్యాం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, సంగారెడ్డి, మెదక్ ఇతర ప్రాంతాల్లో తాగునీరు వనరుగా మంజీరా ప్రాజెక్టు ఉంది. హైదరాబాద్ నగర ప్రాంత ప్రజ లకు నిత్యం 100 మిలియన్ గ్యాలన్ల రక్షిత మంచి నీటిని అందిస్తుంది. 300 రకాల పక్షులు, 700 ముగ్గర్ మొసళ్లకు నిలయంగా ఉంది. వన్యప్రా ణుల అభయారణ్యంగా తెలంగాణలో మొట్టమొ దటి రామ్‌సర్ చిత్తడి నేలగా గుర్తింపు పొందేంత ప్రాధాన్యత కలిగి ఉంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు నిర్వహణ పట్ల ఇరిగేషన్ అధికారులు ఉదాసీనత ప్రదర్శిస్తున్నారన్న విమర్శలున్నాయి.

### కొట్టుకుపోయిన మంజీరా డ్యాం అప్రాన్

మంజీరా బరాజ్ నుంచి విడుదలైన వరద ఉధృతికి డ్యామ్ దిగువన రక్షణగా ఏర్పాటు చేసిన అప్రాన్ కొట్టుకుపోయింది. అప్రాన్‌కు సంబంధిం చిన కాంక్రీట్ కొట్టుకుపోవడంతో బరాజ్ దిగువన భారీ స్థాయిలో గుంతలు ఏర్పడ్డాయి. మిగిలి ఉన్న అప్రాన్ భాగం కూడా ఎప్పుడైనా కొట్టుకుపోయే ప్రమాదముంది. బరాజ్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టకపోతే భవిష్యత్‌లో తీవ్ర ముప్పు వాటిల్లే ప్రమాదం ఎదుర్కొవాల్సి వస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు దిగువన ఉన్న అప్రాన్ వరద ధాటికి కొట్టుకుపోయింది. ఆ తర్వాత కాలంలో మేడిగడ్డ బరాజ్ కుంగిపోయింది. మిగిలిన రెండు బరాజ్‌లు కూడా తీవ్రంగా దెబ్బతిన్నాయి. అదే తరహాలో మంజీర బరాజ్ నుంచి విడుదలయ్యే వరద ఉధృతికి దిగువభాగంలో నిరంతరం బరాజ్‌కు నష్టం కలిగించే ప్రమాదముంది. ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయకపోతే ముప్పు తప్పదని, కోత క్రమంగా పెరిగి డ్యామ్ వరకు విస్తరించడం ద్వారా డ్యామ్ భద్రతకే ముప్పు వాటిల్లే అవకాశముందని నిపుణులు సూచించారు. బరాజ్ మట్టి కట్టలపై పెద్ద ఎత్తున 1.5 కిలో మీటర్ల మేర దట్టమైన తుమ్మ చెట్లు పెరిగాయి. చెట్ల వేర్లు చొచ్చుకుపోయి బరాజ్ మట్టి కట్టలు బలహీన పడ్డాయి. అదే విధంగా ఏండ్ల తరబడి ఎలాంటి మరమ్మతులు చేయకపోవడంతో గేట్లు తుప్పు పట్టాయి. గతంలో వరదల సమయంలో 8వ గేటు మొరాయించింది.